కాకినాడ | ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 37
కనిష్ఠం : 28

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

కాకినాడ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు జన్మదిన వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో జరిగిన వేడుకలకు టీడీపీ శ్రేణుల భారీగా హాజరయ్యారు. కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, సీనియర్ నేత చిక్కాల తది తరులు హాజరయ్యారు. నగరంలో టీడీపీ నేతలు పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడ రూరల్‌లోను వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దాపురంలో ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి హాజరయ్యా రు. పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు పార్టీ నేతలు ఘనంగా చేపట్టారు. తుని నియోజకవర్గంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే దివ్య సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.



కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వనమాడి, జ్యోతుల నవీన్



పెద్దాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల బాబు



తుని మండలం తేటగుంట టీడీపీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న యనమల

పేదింటికి.. గడువు!



ఇళ్లకు మరో పది రోజులే దరఖాస్తుల స్వీకరణ

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా పేదలు భారీగా ప్రభుత్వానికి దరఖాస్తులు చేశారు. వేలాది మంది సచివాలయాల ద్వారా వినతులు అందించారు. తమకు సొంత స్థలం ఉందని, ఇంటి నిర్మాణానికి సాయం చేయాలంటూ విన్న వించారు. ఇలా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 44,354 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా కాకినాడ జిల్లాలో 18,500 మంది ఉన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 13,754, తూర్పుగోదావరిలో 12,200 దరఖాస్తులు వెల్లువెత్తాయి. మరో పది రోజుల్లో దరఖాస్తుల దాఖలుకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకో నాలుగు వేల మంది వరకు వినతులు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. మరో పక్క ఉమ్మడి జిల్లాలో నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో నివాసం ఉంటూ సొంతింటి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి దాదాపు ఇళ్లు మంజూరైనట్లేనని అధికారులు చెబుతున్నారు. నగరాలు, పట్టణాల పరిధిలో ఇళ్లకు కేంద్రం నేరుగా ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నందున లబ్ధిదారులకు వేగంగా నిధులు రానున్నాయి.

95 శాతం స్థలం ఉన్నవారే..

దరఖాస్తుదాల్లో 95 శాతం మంది తమకు సొంతంగా ఇంటి స్థలాలు ఉన్నట్టు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలం ఉన్నట్టు ఆయా మండలాల తహశీల్దార్లతో పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అధికారులు తీసుకుంటున్నారు. ఇప్పటికే సగానికిపైగా దరఖాస్తులకు సంబంధించి ప్రక్రియ ముగిసింది. మరో పక్క వచ్చిన దరఖాస్తుల్లో నిబంధనల ప్రకారం ఉన్న వాటిని లబ్ధిదారుల యాప్‌లో అధికారులు నమోదు చేస్తున్నారు. గతంలో వీరు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వం నుంచి స్థలం లేదా ఇళ్లు పొంది ఉన్నారా? లేదా? అనేది గుర్తించే ప్రక్రియ త్వరలో మొదలు పెట్టనున్నారు. అర్హుల జాబితాకు సంబంధించి వడపోత పూర్తయితే వాటిని కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ వెబ్‌సైట్‌లోను పట్టణం, గ్రామీణ ప్రాంతం విభాగంలో అప్‌లోడ్ చేయనున్నారు. దరఖాస్తు చేసుకున్న ఒక్కో లబ్ధిదారుడు పథకానికి అర్హత సాధిస్తే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది.ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు. దరఖాస్తుదారులకు సొంత స్థలం ఉంటే సాధ్యమైనంత వేగంగా పథకం పురోగతి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దరఖాస్తుదారులు భారీగా క్యూకట్టడంతో వేగంగా ఇళ్ల నిర్మాణాలు సాగేలా కనిపిస్తున్నాయి.

- సొంతింటికి దరఖాస్తుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో 44,354
- కాకినాడలో అత్యధికం 18,500
- కోనసీమ జిల్లా 13,754
- తూర్పుగోదావరి 12,200
- 95 శాతం మందికి సొంత స్థలమే
- ఇప్పటికే వడపోత వేగవంతం
- తహశీల్దార్ల పొజిషన్ సర్టిఫికెట్లు
- కేంద్రం నుంచి అనుమతులు
- ఇంటికి రూ.2.50 లక్షల సాయం

నెలాఖరు వరకూ అవకాశం..

పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. సచివాలయాల ద్వారా గతేడాది నవంబరు ఆఖరు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొంత స్థలం ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపింది.ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా 43,737 మంది దరఖాస్తులు చేసుకున్నట్టు అధికారులు తేల్చారు.అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలంలో 3 వేలు, గోపాలపురం 1600,రాజానగరం మండలంలో 1,200 మంది వరకు పేదలు దరఖాస్తు చేసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అత్యధికంగా కాట్రేనికోన మండలంలో 1,024,ఉప్పలగుప్తం 1,006, ఐ.పోలవరం 904, అయినవిల్లి 859, అంబాజీపేట 850, అమలాపురం 846, అత్యల్పంగా మండపేటలో 67 దరఖాస్తులు వచ్చాయి.కాకినాడ అర్బన్ పరిధిలో అత్యధిక దరఖాస్తులు వచ్చాయి.ఈ నెలాఖరుతో దరఖాస్తుల గడువు ముగియనుంది.

వీళ్ల ఇళ్లకు ఢోకా లేదు..

ఉమ్మడి జిల్లాలో కుడా, రుడా, అముడా పరిధిలోకి వచ్చే దరఖాస్తులకు సంబంధించి అర్హులకు దాదాపు ఇళ్లు మంజూరైనట్లేనని అధికారులు చెబుతున్నారు. వీటి పరిధిలో ఇళ్లకు పూర్తిగా కేంద్రమే నిధులు ఇవ్వనుంది. దీంతో నిధుల సమస్య వచ్చే అవకాశం లేదు. అటు గ్రామీణప్రాంతాల్లో ఇళ్లకు సంబంధించి రాష్ట్ర వాటా నిధులు ఎక్కువగా అవసరం ఉంది. ఈ నేపథ్యంలో వీటి మంజూరుకు సైతం అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

నాడంతా అస్తవ్యస్తం

వాస్తవానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పేదలను నిలువునా ముంచేసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది. వీరందరికీ 7,610 ఎకరాలు అవసరమవుతాయని నిర్ధారించారు.రెండు వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలిన 5,610 ఎకరాల ప్రైవేటు భూములను రూ2,200 కోట్లకు పైగా వెచ్చించి కొనుగోలు చేసింది. అయితే పేదల ఇళ్లస్థలాలకు అనువైన ప్రాంతాలు కాకుండా కేవలం స్థానిక అధికార పార్టీ నాయకులకు ఆర్థికంగా కలిసి వచ్చే.. ఎందుకూ పనికి రాని భూములను అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో 1,540 వరకు లేఅవుట్లు వేశారు.ఇందులో వెయ్యికిపైగా లేఅవుట్ల వరకు వర్షాలకు తరచూ నిండా మునిగిపోయే వి.150 ఎకరాల కరప సెంట్రల్ లేఅవుట్ దగ్గర నుంచి,జగన్ ప్రారంభించిన కొమరగిరి లేఅవుట్,రాజమహేంద్రవరానికి సమీపంలోని ఆవ భూములు,మండపేట, రామచంద్రపురం, కడియం, పిఠాపురం, సామర్లకోట, గొల్లప్రోలు, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరం,పెదపూడి ఇలా అనేక మండలాల్లో మునిగిపోయిన పరిస్థితి.వీటిలోనే లబ్ధిదారులు తమకు ఇచ్చిన పట్టాల్లో ఇళ్లు కట్టుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది.గత వైసీపీ ప్రభుత్వంలో ఇళ్ల పథకం అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో ఇప్పుడు ఆ తప్పులు లేకుండా అధికారులు పథకాన్ని పక్కాగా అమలు చేయనున్నారు.లబ్ధిదారు లంతా ఇళ్లు కట్టుకునేలా పర్యవేక్షించనున్నారు.



థాంక్యూ సీఎం సార్!

చంద్రబాబు వచ్చారు..డీఎస్సీ ఇచ్చారు

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కానుక ఇచ్చారు. ఎన్నాళ్లగానో ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఏడేళ్లుగా ఈ ప్రకటన కోసం ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థులు ఎదు రు చూస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి స్కూల్ ఎడ్యుకేషన్ పోస్టులు 1241 భర్తీ చేయనుంది. వాస్తవానికి 2018లో డీఎస్సీ చివరి నోటిఫికేషన్ విడుదలైంది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సుమారు ఆరు వేల పైచిలుకు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో పెద్దఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. పోస్టుల సంఖ్య తక్కువగా ఉండ డంతో అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో వైసీపీ సర్కారు డీఎస్సీ పరీక్షనిర్వహించలేదు. ఇంతలో ఎన్నికలు కోడ్‌అమల్లోకి రావడంతో నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగానే సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ పోస్టుల భర్తీ ఫైల్ పై సంతకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారమే.. సీఎం చంద్రబాబు ఆయన జన్మదినం రోజున డీఎస్సీ నోటిఫికేషన్‌పై విడుదల చేయడంపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. 'బాబు ష్యూరిటీ.. జాబు గ్యారంటీ' అని డీఎస్సీ అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి తెలుగు 65, ఫిజికల్ సైన్స్ 71, బయోలాజికల్ సైన్స్ 103, సోషల్ స్టడీస్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు డీఎస్సీ ద్వారా భర్తీ కానున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్‌కు సంబంధించి ఫిజికల్ సైన్స్ 3, బయోలాజికల్ సైన్స్ 4, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య 1 ఎస్జీటీలు 104, మొత్తం 112 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ప్రత్యేక విద్యకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 13 టీజీటీలు, మూడు పీఈ టీలు, 15 ఎస్జీటీలతో కలిపి మొత్తం 31 పోస్టులు భర్తీకానున్నాయి. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- ఉమ్మడి జిల్లాలో 1241 పోస్టులు
- ఏడేళ్ల తర్వాత విడుదల
- గత వైసీపీలో ఆ ఊసే లేదు
- అభ్యర్థుల ఆనందం

నిరుద్యోగులకు ఊపిరిచ్చింది..



మండపేట, ఆంధ్రజ్యోతి: నేను 2005లో బీకాం బీఈడీ చేశా. ఇపుడు నా వయస్సు 41 ఏళ్లు. గతంలో రెండుసార్లు ప్రయత్నించా. ఎన్నికల్లో హామీ మేరకు కూటమి ప్రభుత్వం డీఎస్సీ మెగా నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకుఊపిరినిచ్చింది.

- ఇల్లూరి కామేశ్వరరావు, తాపేశ్వరం, మండపేట

మాట నిలబెట్టుకున్నారు..



2018లో చంద్రబాబు ప్రభుత్వంలో డీఎస్సీ తర్వాత ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇచ్చినా ఉపయోగం లేకుండా పోయింది. చంద్రబాబు మాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాం.

- బూర్తి లోవకుమారి, వీకే రాయపురం

ఆనందంగా ఉంది



రావులపాలెం,ఆంధ్రజ్యోతి: డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎన్నాళ్లనుంచోఎదురు చూస్తున్నాం. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే డీఎస్సీ విడుదల చేస్తుండడంతో మా కల నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు కృతజ్ఞతలు

-తరిట్ల విమల, డీఎస్సీ అభ్యర్థి, రావులపాలెం

చాలా సంతోషంగా ఉంది



కార్పొరేషన్(కాకినాడ), ఆంధ్రజ్యోతి: ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మాలాంటి ఎంద రో నిరుద్యోగులకు గొప్ప ఊరటనిచ్చింది.

-డి.వెంకటేష్, సర్పవరం, కాకినాడ రూరల్ మండలం

నిరీక్షణ ఫలించింది



కార్పొరేషన్(కాకినాడ), ఆంధ్రజ్యోతి: డీఎస్సీ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాను. ఇన్నాళ్లకి కూటమి ప్రభుత్వం ద్వారా సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరీక్షణ ఫలించింది. నాలాగే ఎదురు చూస్తున్న ఎంతోమంది సంతోషిస్తున్నారు.

-దేవిశెట్టి గ్రేస్, కాకినాడ

నేడే కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

కాకినాడ నగరంలో ఎంతో కీలకమైన కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం కాకినాడజిల్లా కోర్టు ప్రాంగణంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ అసోసియేషన్ కార్యవర్గంలో 12 పదవులు ఉండగా.. రెండు పదవులను ఏకగ్రీవం చేశారు. ఇక మిగిలిన పది పదవులకు పోటీనెలకొంది. ఈ పదవులను దక్కించుకునేందుకు 27మంది అభ్యర్థులు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు.ప్రస్తుతం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పెందుర్తి ప్రసన్నకుమార్, ఏలూరి సుబ్రహ్మణ్యం తలపడుతున్నారు.

జూనియర్ కళాశాలల అభివృద్ధికి కృషి

డీఐఈవోగా శారద బాధ్యతల స్వీకారం



డీఐఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న శారద

కాకినాడరూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అందరి సహకారంతో కాకినాడ జిల్లాలోని జూనియర్ కళాశాలల అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఐ.శారద అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనరు ఆదేశాల మేరకు ఆమె కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని డీఐఈవో కార్యాలయంలో డీఐఈవోగా బాధ్యతలు చేపట్టారు. శారదను కాకినాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతుల రాంబాబు, వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.తిరుపతి, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది అభినందించారు.

పల్లె పాలన.. బాగుంది!



శానిటేషన్‌పై అవగాహనకు వాల్‌పెయింటింగ్స్ ఏర్పాటు చేశాం..

ఆర్థిక సంఘం నిధులొస్తున్నాయ్.. అభివృద్ధి పనులు సాగుతున్నాయ్..

ఆంధ్రజ్యోతితో డీపీవో రవికుమార్ చిట్‌చాట్

గ్రామ పంచాయతీల్లో పాలన గాడిలో పడింది..ప్రభుత్వం మారిన తర్వాత పాలన బాగుపడింది. ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు నేరుగా కేటాయిస్తుండడంతో అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం ఏర్పడిందని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ అన్నారు. వివిధ అంశాలపై ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.జిల్లాలో చేపట్టిన పనులు..పన్నుల వసూళ్లు తదితర అంశాలపై వివరించారు.

జిల్లాలో శానిటేషన్ ఎలా సాగుతోంది.?

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఇంటింటికీ చెత్త సేకరణ నిరంతరం కొనసాగేలా పంచాయతీలకు ఆదేశాలిచ్చాం. తడిచెత్త, పొడిచెత్తను ఎలా వేరు చేయాలో తెలుపుతూ వాల్ పెయింటింగ్స్ ఏర్పాటు చేశాం.డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాం.

ఆర్థిక సంఘ నిధులేం చేస్తున్నారు?

గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుధ్యంతో పాటు విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఆర్థిక సంఘ నిధులను వినియోగిస్తున్నారు.

వేసవిలో మంచినీటికి ప్రణాళికలేంటి?

అన్ని పంచాయతీల్లో సక్రమంగా మంచినీటి సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం.మంచినీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నాం. చెరువులను కాల్వల నీటితో నింపుతున్నాం.

అభివృద్ధి పనులెలా సాగుతున్నాయి?

పల్లె పండుగ ద్వారా పంచాయతీల్లో సీసీ రహదారుల నిర్మాణం జరుగుతుం ది. పుంత రోడ్లు, డ్రైన్లు, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల షెడ్లు, శ్మశానవాటికలు వంటి వాటితో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.గ్రామాల్లో అభివృద్ధి పనులు పంచాయతీ ప్రణాళికలో చేర్చి నిధులు కేటాయిస్తున్నారు.

ఇంటి పన్నులు వసూళ్లు ఎలా?

ఇంటి, కుళాయి, ఇతర పన్నుల వసూళ్లు వేగవంతంగా జరుగుతుంది. ఇప్పటికే 81 శాతం ఇంటి పన్నుల వసూళ్లు జరిగాయి.

ఆస్తుల గుర్తింపుపై సర్వే ఎలా?

పంచాయతీల ఆస్తులను గుర్తించడానికి సర్వే నిర్వహిస్తున్నాం. ఈ సర్వేలో పంచాయతీ స్థలాల ఆక్రమణలకు గురైనట్టు తేలితే వారికి నోటీసులు జారీ చేసి ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకుంటాం. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటాం.

స్వచ్ఛ ఆంధ్ర అమలెలా ఉంది?

అన్ని పంచాయతీల్లో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు సక్రమంగా సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

సంపద కేంద్రాల నిర్వహణ సంగతేంటి?

సంపద కేంద్రాల నిర్వాహణ మెరుగుపరుస్తున్నాం. అన్ని పంచాయతీల్లో సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చి మరింత పకడ్బందీగా పథకం అమలుకు చర్యలు చేపట్టాం. కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధులు, స్థానికులను భాగస్వాములను చేస్తున్నాం.

-ఆంధ్రజ్యోతి/కార్పొరేషన్(కాకినాడ)

80శాతం రాయితీపై కిసాన్ డ్రోన్లు

- జిల్లా వ్యవసాయశాఖ జేడీ



డ్రోన్ పనిచేసే విధానాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్

కాకినాడ రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ ద్వారా కిసాన్ డ్రోన్లు 80శాతం రాయితీపై రైతుగ్రూపులకు పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయశాఖ జేడీ ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. కాకినాడ కృషీ భవనంలో రైతు గ్రూపు సభ్యులకు ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతోపాటు 42 గ్రూపుల కన్వీనర్లు, కోకన్వీనర్లు, డ్రోన్ పైలెట్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. రైతుల గ్రూపుల ఏర్పాటు, బ్యాంక్ ఖాతా ఓపెనింగ్ రాయితీల గురించివివరించారు. జేడీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో 42 గ్రూపులను గుర్తించి కలెక్టర్ ఆమోదం పొందామని, ప్రతి గ్రూపునకు ఒక డ్రోన్ పైలెట్‌ని కూడా గుర్తించి ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటికే జిల్లాలో 25మంది శిక్షణ పూర్తిచేసుకున్నారని తెలిపారు. డ్రోన్ పనితీరు డెమో నిర్వహించారు. డ్రోన్ల కంపెనీ ప్రతినిధులు యూబీఐ, ఎస్‌బీఐ, డీసీసీబీ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ప్రచురణ

7

తెల్లవారితే వివాహ నిశ్చితార్థం.. అంతలోనే విషాదం



కాకినాడలో సమాధులను పూలతో అలంకరించిన బంధువులు

ఘనంగా క్రీస్తు పునరుత్థాన దినం

జిల్లావ్యాప్తంగా క్రీస్తు పునరుత్థాన దినం ఘనంగా జరిగింది. క్రైస్తవులు పట్టణాలు, గ్రామాల్లో కొవ్వొత్తులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. కొందరు మరణించిన తమ కుటుంబసభ్యులు, తమ స్నేహితుల సమాధులను శుభ్రపరిచి పూలమాలలతో నివాళులర్పించారు. వారిని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చర్చిల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

- జిల్లావ్యాప్తంగా ఈస్టర్ వేడుకలు
- సమాధుల వద్ద కుటుంబీకులకు నివాళులు



జగ్గంపేటలో సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కాస్త ఆలోచించండి!

ఆత్రేయపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న కాటన్ బ్యారేజీ వద్ద సాయంసంధ్య సమయంలో పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంటుంది. వేసవి సెలవులు కావడంతో అధికసంఖ్యలో విద్యార్థులు బ్యారేజీ వద్దకు వస్తున్నారు. ఇక్కడ వరకు బానే ఉంది కానీ కొందరు మాత్రం మోటార్‌సైకిళ్లు వేసుకుని అడ్డుకట్ట వద్ద రేస్‌లను నిర్వహిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా పర్యాటకులు స్నానాలు ఆచరించడం మానడంలేదు. ప్రతి ఏడాది వేసవిలో పదుల సంఖ్యలో గోదావరిలో పడి మృత్యువాత పడుతున్నారు. సరదా కాస్తా విషాదాన్ని మిగిలిస్తుంది. వేసవి ఆరంభంలో పోలీసులు బొబ్బర్లంక సమీపంలోని బ్యారేజీ వద్ద స్నానాలు ఆచరించకుండా నిరోధించారు. కానీ సమీప ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయ్యలేదు. పోలీస్ పహరా కూడా లేకపోవడంతో వేలాదిమంది పర్యాటకులు స్నానాలకు వస్తున్నారు తప్ప ప్రమాదం కూడా పొంచి ఉందనే విషయాన్ని మరిచిపోతున్నారు.



కాటన్ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ప్రచురణ

అభ్యంతరాల స్వీకరణ

కాకినాడ రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆర్జేడీ కాకినాడ పరిధిలోని ప్రభుత్వ యాజమాన్యాల్లోని ఎస్ఏల సాధారణ సీనియారిటీ జాబితాను టిస్ ఆధారంగా రూపొందించి వచ్చిన అభ్యంతరాల ప్రకారం జాబితాను తయారు చేశారు. ఆ జాబితాను www.rjdsekkd.org వెబ్‌సైట్‌లో సంబంధిత ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లా విద్యా శాఖల వెబ్‌సైట్‌లు, నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉన్నాయని ఆర్జేడీ జి.నాగమణి తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే సోమవారం లోపు సంబంధిత ఉమ్మడి జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

తిరుమల ఘాట్‌రోడ్డులో కారు దగ్ధం

రావులపాలెం భక్తులు సురక్షితం



దగ్ధమవుతున్న కారు

రావులపాలెం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన కొవ్వూరి సతీష్‌రెడ్డి, తాడి ఉపేంద్రవెంకటరెడ్డి, వైసూర్యనారాయణ, వై.సుబ్బారావులు శనివారం రాత్రి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి కారులో బయలుదేరారు. ఆదివారం ఉదయం కారు తిరుమల కొండ ఎక్కుతుండగా మోకాళ్ళ పర్వతం వద్దకు వచ్చేసరికి ముందు భాగం నుంచి పొగలు వస్తుండటంతో భక్తులు కారు ఆపి బయటకు పరుగులు తీశారు. క్షణాల వ్యవధిలోనే కారులో నుంచి మంటలు చేలరేగి కారు అగ్నికి ఆహుతైంది. భక్తులందరూ సురక్షితంగా బయటపడగా అక్కడ వాహనదారులు ఇక్కడి బంధువులు ఊపిరిపీల్చుకున్నారు.

పొగాకు కొనట్లేదని బేళ్లకు నిప్పు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి పొగాకును ఎంఎల్ కంపెనీ వ్యక్తులు కొనట్లేదనే కారణంగా ఆదివారం రాజవొమ్మంగి మండలం బరదనాంపల్లి రైతులు ఆందోళన చేశారు. ఓ రైతు తన పొగాకు బేళ్లకు నిప్పు పెట్టి అసంతృప్తి వ్యక్తం చేశాడు. గిట్టుబాటు ధర కోసం డిమాండ్ చేయట్లేదు, ఒక రూపాయి అయిన ఇచ్చి కొనండి అంటూ రైతులు విజ్ఞప్తి చేసినా సిబ్బంది స్పందించలేదు. రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన చేసేందుకు సిద్ధంకావడంతో చేసేదేది లేక ఉన్న పొగాకు బేళ్లను సిబ్బంది కొని తీసుకువెళ్లారు.

కొట్లాట సంఘటనపై కేసులు

కొవ్వూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు కొట్లాట సంఘటనపై కేసులు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన కాసాని సున్నీ బైక్ స్పీడుగా నడుపుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. గతంలో హెచ్చరించిన తీరు మార్చుకోలేదు. ఈనెల 19న రాత్రి సున్నీ మళ్లీ బైక్ స్పీడుగా నడుపుతూ వెళ్తుండగా ఆకుల ప్రసన్న సీతష్‌కుమార్ అడ్డుకుని ప్రశ్నించాడు. దీంతో సున్నీ ఇంటికి వెళ్లి తండ్రి కొండలరావుతో వచ్చి సతీష్‌కుమార్‌తో ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో చేరారు. ఆసుపత్రి సమాచారం మేరకు ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

దళితుల సాంఘిక బహిష్కరణ

కాకినాడ జిల్లా మల్లాంలో ఉద్రిక్త పరిస్థితులు



మల్లాం గ్రామంలో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దళితులు, దళిత సంఘాల ప్రతినిధులు

పిఠాపురం/పిఠాపురం రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లాంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయంలో వెలుగులోకి రావడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో అధికారులు పర్యటించారు. ఇరువర్గాలతో శాంతికమిటీ ఏర్పాటు చేశారు. పరిస్థితి నియంత్రణలోనే ఉందని కలెక్టర్ ప్రకటించారు. పిఠాపురం మండలం మల్లాంలో కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం ఉద్రిక్తతలకు దారి తీసింది. గ్రామంలోని ఒక ఇంటిలో ఎలక్ట్రికల్ పనులు నిమిత్తం వెళ్లిన పల్లపు సురేష్‌బాబు కరెంట్ షాక్‌కు గురై మరణించాడు. దీనికి గాను ఇంటి యజమాని జల్లి బాబు రూ.10లక్షల పరిహారం చెల్లించాలని దళిత సంఘాలు డిమాండ్ చేయడంతో పాటు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం పిఠాపురం సీఐ సమక్షంలో జరిగిన చర్చల్లో రూ.2.75లక్షలు పరిహారం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ సంఘటన తర్వాత అగ్రవర్ణాలు జరుగుతున్న పరిణామాలపై చర్చించుకున్నారు. ఇటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ దళితులను పనుల్లోకి రానివ్వకూడదని నిర్ణయించుకున్నారు. ఆదివారం ఉదయం గ్రామంలో చికెన్ షాపులు, హోటళ్లకు వెళ్లిన దళితులకు మాంసం, టిఫిన్లు విక్రయించలేదు. పొలాలు, ఇతర పనులను దళితులకు అప్పగించలేదు. దీంతో దళితులను సాం ఘిక బహిష్కరణ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

అధికారుల పర్యటన

మల్లాంలో ఆదివారం కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు, పిఠాపురం సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ జానీబాషా పర్యటించారు. పరిస్థితిని సమీక్షించారు. తమను సాంఘిక బహిష్కరణకు గురి చేయడం, తర్వాత జరిగిన సంఘటనలు గురించి దళితులు వారికి వివరించారు. దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు.

శాంతికమిటీ ఏర్పాటు

మల్లాంలో పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్ సమీక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం పిఠాపురం తహశీల్దార్ కార్యాలయంలో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఇరువర్గాల ప్రతినిధులతో శాంతికమిటీ ఏర్పాటు చేసి చర్చించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. దళితులు, అగ్రవర్ణాలు సామరస్యంగా మెలగాలని సూచించారు. సాంఘిక బహిష్కరణ వంటి అంశాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చర్చల్లో సీఐ, తహశీల్దారు గోపాలకృష్ణ, పెద్దాపురం ఏఎస్‌డ్బ్యూవో వాణి పాల్గొన్నారు. కాగా మల్లాంలో పరిస్థితి పూర్తి నియంత్రణలో ఉందని కలెక్టర్ ప్రకటించారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా అన్నిచర్యలు తీసుకున్నామని తెలిపారు.

సత్యదేవునికి రూ.3.50 లక్షల విలువైన నూతన పట్టువస్త్రాల బహూకరణ



సత్యదేవుని వార్షిక కల్యాణానికి దాత అందించిన పట్టువస్త్రాలతో ఈవో, చైర్మన్

అన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని వార్షిక కల్యాణోత్సవాలు వచ్చే నెల 7నుంచి ప్రారంభంకానుండగా 8వ తేదీ రాత్రికి దివ్యకల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లకు, సీతారాములు, వనదుర్గ, కనకదుర్గలకు విజయవాడకు చెందిన రావాడ చిరంజీవిరావు దంపతులు సుమారు రూ.3.50 లక్షలు విలువ చేసే పట్టువస్త్రాలను ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లకు అందజేశారు. దాతను వారు అభినందించారు. జంగారెడ్డిగూడెనికి చెందిన వి.రాము కల్యాణోత్సవంలో వినియోగించేందుకు గోటితో ఒలిచిన తలంబ్రాలను అందజేశారు. స్వామి సన్నిధిలో వారాంతపు ఆర్జితసేవ అయిన రథోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది.

కల్యాణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

వచ్చే నెల 7నుంచి ప్రారంభమయ్యే స్వామి వారి దివ్యకల్యాణోత్సవాలకు విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా పోస్టర్‌ను ఆదివారం ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్, దేవస్థానం పండితులు,ఇతర అధికారులు ఆవిష్కరించారు.

పలు ఆర్జితసేవలు రద్దు

స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల సందర్భంగా దేవస్థానంలో పలు ఆర్జితసేవలను తాత్కాలికంగా రద్దుచేయనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రధానంగా నిత్యకల్యాణాలు, ఆయుష్యహోమం, చండీహో మం, ప్రత్యంగిర హోమం, సహస్ర దీపాలంకరణ, పంచహారతుల సేవలను నిలుపుదల చేస్తున్నామన్నారు.

ఏపీ ఎన్జీవో ఉమ్మడి జిల్లా అసోసియేషన్

కో-ఆప్షన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

కాకినాడ సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో-ఆప్షన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. కాకినాడ ఎన్జీవో హోంలో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కో-ఆప్షన్ సభ్యులుగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.విజయభారతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వై.రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి టి.చార్లెస్‌పాల్, ట్రెజరీ ఉద్యోగి వి.శశికుమార్ ప్రమాణం చేశారు. పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, రాష్ట్ర సమాచార కార్యదర్శి జానకి హాజరు కాగా ముఖ్య అతిథిగా ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్ విచ్చేశారు. పలు అంశాలను చర్చించి తీర్మానాలు చేశారు. పీఆర్సీ వేసి ఐఆర్ వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డులు, పెండింగ్‌లో ఉన్న బకాయిలు, ఎరన్డ్‌లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపు తదితర డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఆందోళన చేపట్టేందుకు అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెళ్ల చంద్రరావు, పాండురంగారావు, కోశాధికారి వై.పద్మమీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



కో-ఆప్షన్ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న జిల్లా నేతలు

భీమేశ్వరస్వామికి 108 బంగారు పుష్పాలు సమర్పణ



బంగారు పుష్పాలను ఆలయ ఈవోకు అందచేస్తున్న గంగిరెడ్డి



బంగారు పుష్పాలు

ద్రాక్షారామ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరస్వామి వారికి రాయవరం మండలం చెల్లూరుకు చెందిన సత్తిగంగిరెడ్డి దంపతులు 21 గ్రాములతో చేసిన 108 బం గారు పుష్పాలను సమర్పించారు. ఆదివారం చెల్లూరు రాజరాజేశ్వరి మోడరన్ రా అండ్ బాయిల్డ్ రైసు మిల్లు అధినేత సత్తిగంగిరెడ్డి, భాగ్యలక్ష్మీ దంపతులు 108 బంగారు పుష్పాలను ఆలయ సహాయ కమిషనర్ అల్లువెంకట దుర్గాభవానీకి అందచేశారు.

కోటసత్తెమ్మకు బంగారం, వెండి బహూకరణ



ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ

నిడదవోలు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసిన కోట సత్తెమ్మ అమ్మవారికి ఆదివారం పలువురు భక్తులు బంగారం, వెండి, నగదు విరాళాలు అందించినట్టు దేవస్థానం సహాయ కమి షనర్, ఈవో వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. కె.పెంటపాడుకు చెందిన బీర్లవెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు అమ్మవారికి 14 గ్రాముల 770 మిల్లి గ్రాముల బంగారం, రాజమండ్రికి చెందిన వానపల్లి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు 400 గ్రాముల వెండి అష్టలక్ష్మి చెంబు, నిడదవోలుకు చెందిన చవ్వాకుల నాగ మల్లిఖార్జునరావు, సాయి కుమారి దంపతులు అమ్మవారి ఆలయంలో అన్నదా నానికి రూ.25 వేల విరాళం అందించినట్టు పేర్కొన్నారు. దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవుల పల్లి రవి శంకర్ పాల్గొన్నారు. అమ్మవారిని ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో దర్శిం చుకున్నారు. రూ.1,70,094 ఆదాయం లభించింది.



అమ్మవారికి బంగారం అందిస్తున్న వెంకటసత్యనారాయణ కుటుంబం

విహారయాత్రకు వెళ్లి...

సీలేరు నదిలో ఇద్దరు యువకుల గల్లంతు



సీలేరు నది ఒడ్డున పరిస్థితిని సమీక్షిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా



సుగ్రీవ శ్రీను (ఫైల్)



నాగుల దిలీప్ (ఫైల్)

చింతూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా సీలేరు నదిలో ఆదివారం సాయంత్రం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వివరాల ప్రకారం.. చింతూరుకు చెందిన ఆరుగురు యువకులు విహారయాత్రలో భాగంగా చింతూరు మండలం కల్లేరు సమీపంలోని సీలేరు నది ఒడ్డుకు వెళ్లారు. వారిలో సుగ్రీవ శ్రీను (25), నాగుల దిలీప్ (25) ప్రమాదవశాత్తు ఉధృతంగా ప్రవహిస్తున్న సీలేరు నదిలో గల్లంతయ్యారు. ఈ విషయాన్ని మిగిలిన నలుగురు పోలీసులకు తెలిపారు. విషయం తెలుసుకున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, ఎస్ఐ రమేష్ తదితరులు ఘటనా ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చీకటి పడడంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం చేపట్టే ప్రయత్నాలకు ప్రతికూల పరిస్థితి ఏర్పడిందని, దీంతో సోమవారం ఉదయం కూడా గాలింపు చేపట్టనున్నట్టు ఎస్ఐ రమేష్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

తెల్లవారితే వివాహ నిశ్చితార్థం.. కానీ అంతలోనే విషాదం..

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



వెంకటేష్ (ఫైల్‌ఫొటో)

పిఠాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పెళ్లి కుదిరింది. ఆదివారం వివాహ నిశ్చితార్థం జరగాల్సి ఉంది. అందుకు గంటల ముందుగా ఆ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వారి బంధువులు, కుటుంబసభ్యుల్లో విషాదం నింపింది. కాకినాడ జిల్లా పిఠాపురం వేణుగోపాలస్వామి గుడి వీధికి చెందిన వింజమూరి వెంకటేష్ అనే వెంకీ (30) పౌరోహిత్యం చేస్తున్నాడు. ఇతడికి ఇటీవలే పెళ్లి కుదిరింది. ఆదివారం నిశ్చితార్థం, బుధవారం వివాహం జరగాల్సి ఉంది. ఇంతలో ఏమి జరిగిందో తెలియదు కాని శనివారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని గోర్స రైల్వే గేటు సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం మృతదేహాన్ని రైల్వే ట్రాక్‌పై స్థానికులు గుర్తించారు. ఈ సంఘటన తెలియడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిశ్చితార్థానికి గంటల ముందు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా శనివారమే పెళ్లి పనుల నిమిత్తం రూ.2లక్షలు బ్యాంకు నుంచి వెంకీ డ్రా చేశాడు. అతడి సోదరుడు కాకినాడలోని బ్యాంకు ఉద్యోగి కాగా తల్లిదండ్రులు ఉన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై సామర్లకోట రైల్వే పోలీసులతో పాటు పిఠాపురం పట్టణ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

తమ్ముడికి ఫోన్ చేసి.. గోదావరిలో దూకేసి

ఓఎన్‌జీసీ డ్రైవర్ ఆత్మహత్య



మదన్ కిషోర్ (ఫైల్‌ఫొటో)

రాజమహేంద్రవరం సిటీ ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాలనీకి చెందిన ఓఎన్‌జీసీ తాత్కాలిక డ్రైవర్ సుంకర మదన్‌కిషోర్ (45) కొవ్వూరు గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... మదన్ కిషోర్ రాజమహేంద్రవరం ఓఎన్‌జీసీలో కాంట్రాక్టు పద్ధతిలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చిన కిషోర్ కొవ్వూరు గోదావరికి చేరుకుని అక్కడ నుంచి తన తమ్ముడికి ఫోన్ చేసి తాను గోదావరికి వచ్చానని ఒకసారి అమ్మతో మాట్లాడాలని చెప్పాడు. నువ్వు వెంటనే ఇంటి వచ్చేయ్ అప్పుడు అమ్మతో మాట్లాడుదువుగాని అని తమ్ముడు సమాధానం చెప్పడంతో కిశోర్ ఫోన్ కట్ చేశాడు. అటుపై గోదావరి రేవులో వెతికిన కిషోర్ కుటుంబసభ్యులు రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేశారు. ఆదివారం కొవ్వూరు గోదావరి రేవులో తేలిన మృతదేహం మదన్ కిషోర్‌గా గుర్తించి ఆత్మహత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ దుర్గాశ్రీనివాస్

అంతర్వేది, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం ఐపీసీ చర్చి ఎదురుగా ప్రధాన రహదారిపై కారు ఢీకొని బోనం బాపిరాజు (49) మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు.. పాశర్లపూడి గ్రామానికి చెందిన బాపిరాజు ఎక్సెల్ బైక్‌పై నిమ్మకాయల వ్యాపారి. ఆదివారం అంతర్వేది దేవస్థానం నుంచి ఇంటికి వెళ్తుండగా రావులపాలెం నుంచి అంతర్వేది గుడికి వెళ్తున్న హోండా ఎమెస్ కారు బలంగా ఢీకొంది. వెంటనే ఎయిర్ బ్యాగులు ఓపెన్ అయి రహదారి కనిపించకపోవడంతో ఎగిరి బోనెట్‌పై పడిన బాపిరాజును 10 మీటర్ల దూరం ఈడ్చుకుని వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ తెలిపారు. బాపిరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పరువుపోతుందని.. ప్రాణం తీశాడు!

మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్టు

అనుమానాస్పద మృతి కేసును ఛేదించిన బొమ్మూరు పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం దివాన్‌చెరువు శ్రీరాంపురం ఫారెస్ట్‌లో నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద ఈనెల 15న పూర్తిగా పాడైపోయిన మహిళ మృతదేహాన్ని గుర్తించిన బొమ్మూరు పోలీసులు ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 15న దివాన్‌చెరువు వీఆర్వో రామ్‌జోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్‌స్టేషన్ వద్ద పాడై పడిఉన్న మహిళ మృతదేహాన్ని పరిశీలించి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన బొమ్మూరు సీఐ విశ్వనాథం ఆ మహిళ రాజమహేంద్రవరం నారాయణపురానికి చెందిన పలివెల మార్తమ్మ అలియాస్ పోలవరపు మార్త(31)గా గుర్తించారు. అంతకుముందు ఆమె ఈనెల 3 నుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు స్థానిక వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలు సేకరించిన బొమ్మూరు పోలీసులు ఆమె ఫోను కాల్ డేటా సేకరించి చివరిగా ఆమె స్థానిక అన్నపూర్ణంపేటకు చెందిన నిమ్మాదుల జ్యోతి సాయిశంకర్ అలియాస్ సాయితో మాట్లాడినట్టు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా తనకు ఆమెతో వివాహేతర సంబంధం ఉన్నట్టు పోలీసులకు తెలిపాడు. ఇటీవల తనను డబ్బుల కోసం మార్తమ్మ బెదిరించి డబ్బులు ఇవ్వకపోతే మన మధ్య ఉన్న సంబంధం నీ భార్యకు, కుటుంబానికి చెబుతానని బెదిరించడంతో పరువుపోతుందని భావించి ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని ఈనెల 3న మార్తమ్మను శ్రీరాంపురం రోడ్డులోకి తీసుకెళ్లి కర్రతో కొట్టి చంపినట్టు సాయిశంకర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు పేర్కొన్నారు. కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ నరసింహకిషోర్ అభినందించారు.

పాఠశాల నుంచి అక్రమంగా నిత్యావసరాల తరలింపు

ఆటోతో సహా ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

రంపచోడవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 10 బస్తాల బియ్యం, 2 బస్తాల కందిపప్పు, బస్తా గోధుమ పిండి ఒక ఆటోతో సహా ఆదివారం పట్టుబట్టాయి. పాఠశాలలోని వార్డెన్ సూచనలతో వాటిని తరలించేందుకు ముగ్గురు ఆసాములు పాఠశాలకు వచ్చి వాటిని ఆటోలో ఎక్కించుకుని తరలించుకుపోతున్న తరుణంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడైన దూడ ప్రణీత్ వీడియోలతో సహాయ వైరల్ చేశారు. దీంతో నిత్యావసరాలు, ఆటోతో సహ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంపచోడవరం పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం స్పందించి తక్షణం వార్డెన్ క్రిష్ణాబాయిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

కాకినాడ రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ లయన్స్ క్లబ్ డైమండ్ జూబ్లీ సందర్భంగా వివేకానంద పార్కు అన్న క్యాంటీన్ వద్ద వీధి వ్యాపారం చేసుకునే తోపుడు బండ్ల వారికి రూ.1.20 లక్షలు విలువ చేసే 100 గొడుగులు పంపిణీ చేసినట్టు లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ తెలిపారు. లయన్స్ సభ్యులు రమేష్, మోహన్‌కుమార్, మురళీ, కుమార్, వెంకటరమణ, రామసుబ్రహ్మణ్యం, గణేష్, జగన్నాథరావు పాల్గొన్నారు.



కాకినాడలో మహిళకు చీర పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్



కాకినాడ రూరల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి



సామర్లకోటలో కేక్ కట్ చేసి నాయకుడికి తినిపిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

వేడుకగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు

కాకినాడ సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కేక్ కట్ చేసి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అన్నదానం జరిపారు. టీడీపీ నగర శాఖ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మల రమేష్, దేవ్ వెంకన్న, రామదేవు సీతయ్యదొర, కాకరపల్లి చలపతి, ములస బాబూరావు, కొండా వినాయక్ పాల్గొన్నారు. కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్ ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్‌లో బాటసారులకు 750 యాపిల్ పండ్లను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పంపిణీ చేశారు. నాయకులు చింతలపూడి రవి, అద్దేపల్లి గంగరాజు, పాలిక నాని తదితరులు పాల్గొన్నారు. 36వ డివిజన్ ఇన్‌చార్జి నల్లూరి శ్రీనివాస్‌తులసి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. నాయకులు చాట్ల వీరబాబు, ఆకెళ్ల ప్రసాద్, సత్యంశెట్టి రాజేష్, ఉప్పులూరి వీరభద్రరావు, చీకట్ల గంగాధర్, కర్రి మహేష్, సలాది సుబ్బారావు, పొట్లూరి ధనలక్ష్మి, పెమ్మాడి సాయి ప్రసన్న పాల్గొన్నారు. మహర్షి సాంబమూర్తి దివ్యాంగ బాలికల పాఠశాలకు టీడీపీ 10వ డివిజన్ ఇన్‌చార్జి చోడిపిల్లి సతీష్, మిత్ర బృందం ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫయర్, వాటర్ కూలర్ సమకూర్చారు. వాటితో పాటు వంద కిలోల బియ్యం, విద్యార్థులకు పండ్లు, స్వీట్లను ఎమ్మెల్యే కొండబాబు అందజేశారు. జీజీహెచ్ సమీపంలోని ఎన్టీఆర్ బస్ షెల్టర్ వద్ద భారీ అన్నదానం చేశారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు విచ్చేసి భారీ కేక్ కట్ చేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, కాకినాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నాయకులు సుంకర తిరుమలకుమార్, గదుల సాయిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మల సునీతరమేష్, వొమ్మి బాలాజీ, ఎస్‌కె రహీమ్, ఎండీ అన్సర్, మల్లాడి గంగాధరం, గెద్దం పూర్ణ, గుమ్మళ్ల చిన్న, పొంగా బుజ్జి తదితరులు పాల్గొన్నారు..

సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించారు. కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం, ఉపాధ్యక్షుడు కె.మోజెష్‌కుమార్, బిషప్ వీఎస్ లాజరస్, కాకినాడ సిటీ జనరల్ సెక్రటరీ సలగాల విజయకుమార్, ఖండవల్లి సుందర డేవిడ్‌రాజు, ఎం.సాల్మన్‌రాజు, తాతపూడి అబ్రహం, సభ్యులు పాల్గొన్నారు.

సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): గైగోలుపాడు జంక్షన్‌లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. భారీ అన్నదానం నిర్వహించి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. వలసపాకలలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తిమ్మాపురం, వాకలపూడిల్లోని రెడ్ క్రాస్ అంధుల పాఠశాల విద్యార్థులకు, వృద్ధులకు అన్నదానం జరిపారు. పండ్లు, బ్రెడ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రమణయ్యపేట ఆశ్రమ శ్రావణ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో ఎమ్మెల్యే పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు కేట్ కట్ చేశారు. రమణయ్యపేట మార్కెట్ వద్ద అన్నదానం జరిపారు. మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, వీవై దాసు, పలివెల గాయత్రి, బొజ్జ భవాని, శ్రీనివాసరావు, కాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కరప (ఆంధ్రజ్యోతి): మండలంలోని అరట్లకట్టలో టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ (బాబి) నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. బాబుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని పలు ఆలయాల్లో పూజలు చేయించారు. కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ గోపి సత్యవేణి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్‌గౌడ్, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, టీడీపీ కాకినాడ రూరల్ మండల శాఖ అధ్యక్షుడు రామదేవు సీతయ్య దొర, జనసేన మండల శాఖ అధ్యక్షుడు బండారు మురళి, కాకరపల్లి చలపతిరావు, మార్కండేయులు, యర్రయాటి శ్రీనివాసు, దాసరి దొరబాబు, సవరపు సత్తిబాబు, చోడిశెట్టి కృష్ణ, తోట కృష్ణ, గుబ్బల భాస్కరరావు, వీరంరెడ్డి ముత్యాలరావు, ముమ్మిడి పుష్పలత పాల్గొన్నారు.



కాకినాడలో దివ్యాంగ బాలికల పాఠశాలకు వాటర్ కూలర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు



తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు



పిఠాపురంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుర్రాల సెంటర్ వద్ద ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, కొరిపూరి రాజు, తూతిక రాజు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు చంద్రబాబు మాస్కులు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. కోటగుమ్మం సెంటర్లో భారీ కేక్‌ను వర్మ కట్ చేశారు. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఠాపురం రూరల్ (ఆంధ్రజ్యోతి): భోగాపురంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లుమల్లు విజయకుమార్ కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కర్రెడ్ల వీర్రాజు, తోట ప్రసాద్, కట్టా నానాజీ, బ్రహ్మదేవు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు (ఆంధ్రజ్యోతి): స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చంద్రబాబు బర్త్ డే కేకట్ కట్ చేశారు. తాళ్లరేవు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానంలో పాల్గొని పేదలకు భోజనాలు వడ్డించారు. పి.మల్లవరంలో టీడీపీ నేత ధూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నేతలు టేకుమూడి లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు, మందాల గంగ సూర్యనారాయణ, జక్కల ప్రసాద్, జనసేన నాయకురాలు ముత్యాల జయలక్ష్మి, బీజేపీ నేత విజయకుమార్ పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మఠం సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట, భాస్కర్ కాలనీలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కట్‌చేసి పలువురికి పంచారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 400 మంది పేదలను పరీక్షించి 65 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులో మాజీ ఎమ్మెల్యే వర్మ సతీమణి లక్ష్మీదేవి మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కరప మండలం అరట్లకట్టలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలో టీడీపీ నేత బాబి



పిఠాపురం మండలం భోగాపురంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్



గొల్లప్రోలులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ సతీమణి లక్ష్మీదేవి



ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న కాకతీయ సేవా సమితి సభ్యులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ వలసపాకల గంగరాజునగర్ మెయిన్‌రోడ్డులో కాకతీయ సేవా సమితి, టీడీపీ సీనియర్ నాయకుడు గుణ్ణం చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆ సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ గుణ్ణం నందకిషోర్, ఎస్ఆర్ఎంటీ డైరెక్టర్ కొరిపెల్ల మార్కండేయ వీర్రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధి, ఆర్మీ మాజీ అధికారి సూర్యదేవర రామారావు, సభ్యులు బొడ్డు బాపిరాజు, దేవరపల్లి సంజీవరావు, సూరిబాబు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

'వక్ఫ్ సవరణ చట్టంపై అపోహలు తొలగిస్తాం'

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం-2025పై ముస్లిం వర్గాల్లో గల అపోహలను తొలగించడానికి ఇంటింటికీ ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన కరపత్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో వక్ఫ్ రాష్ట్ర కన్వీనర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ ఆదివారం ఆవిష్కరించారు. వక్ఫ్ జిల్లా కన్వీనర్ గండి కొండలరావు, సహ కన్వీనర్ కొల్లా శ్రీనివాస్, పెండం శ్రీదేవి, మీడియా విభాగం జిల్లా ఇన్చార్జి తుమ్మలపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విద్యా హక్కు చట్టప్రకారం విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి ఉచిత ప్రవేశాల కోసం మండలంలోని ప్రైవేటు పాఠశాలలన్నీ ఈ నెల 26వ తేదీలోగా గవర్నమెంట్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఎంఈవో బుర్రా వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు ఈ నెల 28 నుంచి మే 15 వరకు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి వివరాలను ప్రభుత్వం లాటరీ ద్వారా ఎంపిక చేసి ఉచిత ప్రవేశాలను ఖరారు చేస్తుందన్నారు. ఎంపికైన వారి వివరాలను సంబంధిత పాఠశాలలకు, విద్యార్థులకు తెలుపుతామని ఎంఈవో చెప్పారు.

బీజేపీలో పలువురి చేరిక

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకుడు జ్యోతుల రాజేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. కాకినాడ 4వ వార్డుకి చెందిన మునగాల సాయిగోపి, అయన మిత్రులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు.



శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కాకినాడ సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయంలో శ్రీసాయి రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు శిబిరాన్ని ప్రారంభించారు. బీపీ, షుగర్, న్యూరో, చెవి, ముక్కు, గొంతు, గర్భకోశ వ్యాధుల వైద్య నిపుణులు సుమారు 300 మంది రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు నందిక వెంకట్, నితిన్, కాటాడి గోపి, మురళి, ప్రకాష్, కొండమూరి ప్రసాద్ సాంకేతిక సహకారం అందించారు. కాకినాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్, టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఎంఏ తాజుద్దీన్, ఏవీడీ మెంటారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కాకినాడ క్రైం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వేసవిలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశాలు ఉన్నాయని, నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాకినాడ సాలిపేట ఏడీఎఫ్‌వో సుబ్బారావు కోరారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రామారావుపేట రెడ్ క్రాస్ సొసైటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంబయిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది అశువులు బాసారని, వారి సేవలకు గుర్తింపుగా ఏటా ఏప్రిల్ 15 నుంచి అగ్నిమాపక వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, పద్ధతులను అగ్నినిరోధక సాధనాలు ఉపయోగించి చూపించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సుగుణా రెడ్డి, శివకుమార్, ఉషారాణి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏడీఎఫ్‌వో సుబ్బారావు

ఘనంగా ఈస్టర్

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఈస్టర్ సందర్భంగా సాంబమూర్తినగర్, సంజయ్‌నగర్, జగన్నాథపురం, డెయిరీఫారం సమీపంలోని సమాధులను క్రైస్తవులు పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎల్విన్‌పేట తెలుగు బాప్టిస్టు, రామారావుపేట షాలేము ప్రార్థనా మందిరంతో పాటు పలు చర్చిల్లో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ప్రార్థనలు జరిపి కొవ్వొత్తుల వెలుగులో క్రీస్తును ఆరాధించారు. ఎస్కోల్ చర్చిలో పాస్టర్ దేవిశెట్టి చార్లెస్ మాట్లాడుతూ క్రీస్తు లేచారని, మానవాళి కోసం తిరిగి వచ్చాడని వివరించారు.


సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్పీలోని రేస్ ఆఫ్ పీస్ వర్షిప్ సెంటర్లో సీవైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, వీవై దాసు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, డాక్టర్ ఆనంద్, డేవిడ్‌శ్యామ్, అనిల్ జాన్సన్, దూదిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్రైస్తవులు వేకువజామున తమ పూర్వీకుల సమాధుల వద్దకు చేరుకుని వారి ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం చర్చిలు, ప్రార్థనా మందిరాలకు చేరుకుని ప్రార్థనలు చేశారు. పెద్దాపురం-జగ్గంపేట రహదారిలోని తండ్రి కుమార పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్‌లో జరిగిన ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, పాస్టర్ పరంజ్యోతి, సూరిబాబు, దానియేలు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరప (ఆంధ్రజ్యోతి): నడకుదురు క్రైస్ట్ బిలీవర్స్ చర్చిలో జరిగిన ఆరాధన వేడుకలో మండల పాస్టర్స్ యునైటెడ్ ఫెలోషిప్ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ సీవోఐసీసీ బిషప్ మేడపాటి రాజకుమార్ ఈస్టర్ సందేశం అందించారు. పాస్టర్ మేడపాటి కృపావరం, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

పిఠాపురం/గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలో ఈస్టర్‌ను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ శ్మశానవాటికల్లోని తమ పూర్వీకుల సమాధులను శుభ్రం చేసి రంగులు వేసి పువ్వులు, కొవ్వొత్తుల వెలుగులతో అలంకరించారు. అక్కడ ప్రార్థనలు నిర్వహించారు. పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలు, మండలాల పరిధిలోని గ్రామాల్లో గల శ్మశానవాటికల వద్ద తెల్లవారుజాము నుంచే ప్రార్థనలు చేశారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్రైస్తవ సమాధులను పూలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కుటుంబసభ్యులు ప్రార్థనలు చేశారు. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.బ్లెస్సింగ్, జాన్ మోజెస్, బీఎస్ వందనం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పనసపాడు పల్లపు వీధిలోని యెహోవాయీరే ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు శిలువతో మరణించి మూడవ రోజు పునరుత్థానుడైన అంశాన్ని జూనియర్ పాస్టర్ యాదిద్య వివరించారు. అనంతరం క్రైస్తవ కుటుంబాలకు ఆత్మీయ విందు ఇచ్చారు. పాస్టర్ ఎన్.ప్రభుదాసు, సిస్టర్ ఛాయ, ఏంజెల్, అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.



పిఠాపురంలో కొవ్వొత్తుల వెలుగులో సమాధులు



సామర్లకోట మండలం పనసపాడు చర్చిలో ఈస్టర్ విశిష్టతను వివరిస్తున్న పాస్టర్



పెద్దాపురంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

రూ.1.40 లక్షలు విలువైన బహుమతులు అందజేత

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎస్కోల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈస్టర్ సందర్భంగా ఎస్కోల్ చర్చిలో పాస్టర్ దేవిశెట్టి చార్లెస్ రూ.1.40లక్షలు విలువైన బహుమతులను అందజేశారు. 40 రోజులు శ్రమదినాల్లో మా ప్రశ్న-మీ సమాధానానికి మొదటి బహుమతిగా ఇందు కాసు బంగారం, రెండో బహుమతిగా హారిక అరకాసు బంగారం, మూడో బహుమతిగా రాణి పావు కాసు బంగారం గెలుచుకున్నారు. నాలుగో బహుమతిని వాసిరెడ్డి సుజాత, గంగలకు, ఐదో బహుమతిని సునీతకు, ఆరో బహుమతిని రాజీ, శ్రీలక్ష్మిలతో పాటు 40 రోజుల ప్రసంగాల టైటిల్స్ చెప్పిన జ్యోతుల దీప్తి సలోమిలకు నగదు బహుమతులు అందజేశారు.



బహుమతులు అందిస్తున్న పాస్టర్ చార్లెస్, మేరీ

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి డిమాండ్

కాజులూరు (కరప), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాజులూరు మండలంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సమస్యలతో కూడిన బ్యానర్ కట్టి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. సంఘ కార్యదర్శి బుడితి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వరస్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టు రి.నెం.8/2020

శ్రీ కుమారారామ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము

దేవదాయ-ధర్మదాయశాఖ-పంచారామ క్షేత్రం

సామర్లకోట పట్టణం మరియు మండలము-533440, కాకినాడ జిల్లా

సీల్డ్ టెండర్ ప్రకటన

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం మరియు పట్టణంలో గల శ్రీ భీమేశ్వరస్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టు 2025 సంవత్సరమునకు అనగా ది.01-06-2025 నుండి ది.31-12-2025 వరకు నిత్యాన్నదానం నిమిత్తం అవసరమైన కూరగాయలు మరియు పాలు, పెరుగు తమ సొంత బాధ్యతపై సరఫరా చేయుటకు గాను సీల్డ్ టెండర్లు ది.07-05-2025 బుధవారం ఉదయం 10:00 గంటలలోపు పూర్తి చేసిన టెండర్లను సీల్డ్ కవర్లో దేవస్థానం నందు గల టెండర్ బాక్స్ నందు వేయవలెను. దాఖలు చేయబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు దేవదాయ-ధర్మదాయశాఖ ఉన్నతాధికారులు మరియు హాజరైన టెండరుదారుల సమక్షమున సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండర్ షెడ్యూల్ కొరకు రూ. 500/-లు దేవస్థానము కార్యాలయము నందు చెల్లించి టెండర్ షెడ్యూలు పొందవచ్చును. టెండర్ షెడ్యూలు ది.01-05-2025 నుండి ది.06-05-2025 సాయంత్రం 5:00 గంటల వరకు దేవస్థానము కార్యాలయంలో విక్రయించబడును. టెండర్ దాఖలు చేయనప్పుడు టెండర్ షెడ్యూల్‌లో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు వేరువేరుగా ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వాహణాధికారి **శ్రీభీమేశ్వరస్వామి నిత్యం అన్నదాన ట్రస్టు-సామర్లకోట** వారి పేరున డిడి లేదా నగదు రూపేనా గాని చెల్లించి రసీదును పొంది టెండర్ షెడ్యూలుతో జతపరచవలెను.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు రూ.లు	సరఫరా చేయవలసిన సరుకుల సుమారు విలువ రూ.లు	టెండర్ కాల పరిమితి
1.	కూరగాయలు	10,000	3,50,000	7 నెలలకు అనగా ది.01-06-2025 నుండి ది.31-12-2025 వరకు
2.	పాలు, పెరుగు	10,000	4,00,000	

టెండరు పూర్తి వివరాలు మరియు షరతులను ఆఫీసు పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును. సెల్: 7989389266

సామర్లకోట
ది.20-04-2025

కార్యనిర్వహణాధికారి

ఏకలవ్య పాఠశాలకు ఎంపిక

ప్రత్తిపాడు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (గురుకులం)లో 6వ తరగతి ప్రవేశానికి కిత్తమూరుపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూముల రాజేశ్వరి, మాడెం దుర్గాభవాని, లోట అభిరాం, మాడెం విజయదుర్గ సంధ్యారాణి, మెట్టుచింత ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం.మహివర్మ అర్హత సాధించారు. వీరిని ఎంఈవో వి.రాజబాబు, యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు, సీఆర్పీబాషా, హెచ్ఎంలు వెంకట్రాజు, దేవి అభినందించారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

సంపద సృష్టికర్త చంద్రబాబు

● చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో నాయకులు


రంపచోడవరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి


నెల్లిపాకలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ఎటపాక, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సంపద సృష్టికర్త సీఎం చంద్రబాబు అని టీడీపీ జిల్లా కన్వీనర్ నలజాల శ్రీకాంత్‌చౌదరి, అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు జన్మ దిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎటపాక, నెల్లిపాక, తోటపల్లి, గన్నవరం, పురుషోత్తపట్నం, చోడవరం ప్రాంతాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. నెల్లిపాకలో పేదలకు అన్న దానం చేశారు. టీడీపీ ఎటపాక నాయకులు భద్రాచలంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో చంద్రబాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీపురం గ్రామంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎండీ జామాల్‌ఖాన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు పుట్టి రమేష్, టీడీపీ నాయకులు కె.మధు, బొల్లా పుల్లయ్య, కరిపెద్ద శ్రీను, ములిశెట్టి శ్రీమన్నారాయణ, బాలినేని శ్రీకాంత్ పాల్గొన్నారు.

రంపచోడవరంలో..

రంపచోడవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను టీడీపీ శ్రేణులు ఆదివారం రంపచోడవరంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పలు చోట్ల ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో తొలుత దీన్ని నిర్వహించారు. రంపచోడవరంలోని మారేడుమిల్లి సెంటర్‌లోని దేవిగుడి, అంబేద్కర్ సెంటర్‌లో మజ్జిగ వితరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూ రమేష్, నాయకులు అడబాల బాపిరాజు, సలాది బాపిరాజు, పెంటపాటి మోహన్, పండా చెల్లన్నదొర, కారం సింహాచలం, చోటు, సురేష్, డి.వెంకన్న పాల్గొన్నారు.

మోతుగూడెం: డొంకరాయి టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా టీడీపీ ఎంపీటీసీ కరకా వెంకటరమణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీడీపీ సీనియర్ నాయకులు నీలపు సత్యనారాయణ, గుర్రప్ప శివప్రేమ్, నాని, అనిల్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాగాపు బాబురావు, చారపు వెంకటరాయుడు, ముంద్రు మధుసూదనరావు, సర్పంచ్ కుంజం రాజామణి, ముచ్చు వీరవెంకటసత్యనారాయణ, జొన్నల రాంబాబు, పీరుగని యేసు, పలపాటి నాగేశ్వరరావు, మడకం శ్రీనివాస్‌దొర, మడకం పోచమ్మ, సాయిరాం, రేలంగిరాంబాబు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు ఆధ్వర్యంలో జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు బారంగి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. రేఖపల్లిలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరిపారు. రేఖపల్లిలోని ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వాళ్ల రంగారెడ్డి మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, బొర్ర నరేష్‌కుమార్, పెందుర్తి సుదర్శన్, మండల అధ్యక్షులు ఆచంటి శ్రీను, బీరక సూర్య ప్రకాష్‌రావు, ముత్యాల సిద్ధు, బొర్ర నరసింహారావు, గొంది చంద్రయ్య, బొర్ర సూరి, బొర్ర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు జర్తా సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు స్వప్నకుమారి, జనసేన రాజేంద్ర, టీడీపీ నాయకులు వంకా సతీష్, ఎడ్ల శ్రీను, ఎ.నాగబాబు, రాంబాబు, సి.రామకృష్ణ తదితరులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మారేడుమిల్లిలో టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరిలు కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గురుకు శేషుకుమార్, సీనియర్ నాయకులు బీశెట్టి అప్పాజీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


మారేడుమిల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు


రేఖపల్లి పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

ఘనంగా పునరుత్థాన దినం

మోతుగూడెం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మోతుగూడెం యూసీఐఎం చర్చిలో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని పాస్టర్ వి.చంద్రశేఖర్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈస్టర్ సందర్భంగా సమాధుల దగ్గర పలువురు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘస్తులు, గణేష్, గుబ్బల ప్రేమ్‌చంద్ర, ప్రేమ్‌కుమార్, ప్రేమ్‌సన్ సంఘస్తులు పాల్గొన్నారు.



చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం, సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

తప్పిన లోవోల్టేజీ సమస్య

కూనవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కూనవరంలో కొన్నేళ్లుగా ఉన్న లోవోల్టేజీ సమస్య కొలిక్కి వచ్చింది. కొన్ని సంవత్సరాలుగా కూనవరంలో లోవోల్టేజీ సమస్య ఉండడంతో కూనవరం పంచాయతీ ఆవరణలో ఉన్న ఇళ్లకు మంచినీరు సరఫరా చేసే విద్యుత్ మీటర్లతో పాటు ఇళ్లల్లో సైతం లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందిపడ్డారు. ఈ సమస్యను విద్యుత్ ఇన్‌చార్జి ఏఈ రాజ్‌కపూర్‌కు గ్రామస్తులు తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఇన్‌చార్జి ఏఈ కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో లోవోల్టేజీ సమస్య తీరినట్లయింది. కార్యక్రమంలో లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునరావు, సురేష్ పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు


జగ్గంపేటలో ఎన్టీఆర్ చిత్రాన్ని తిలకిస్తున్న టీడీపీ నాయకులు


గండేపల్లిలో రక్తదానం చేస్తున్న మహిళా నాయకురాలు శ్రీదేవి

జగ్గంపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆయన తనయుడు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత 75 కిలోల భారీ కేక్‌ను జగ్గంపేట నాలుగు రోడ్ల జంక్షన్‌లో కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కట్‌చేశారు. ఎల్ఈడీ స్క్రీన్‌పై చంద్రబాబు, జ్యోతుల నెహ్రూకు గత 30 ఏళ్ల నుంచి ఉన్న సాన్నిత్యంపై వారి బయోపిక్లను నాయకులు, కార్యకర్తలు తిలకించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పౌరాణిక చిత్రాలను తిలకించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, మణిబాబు, జాస్తి వసంత్, కిర్లంపూడి చంటి, గోకవరం టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఉదయం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ దంపతులు ప్రారంభించారు. 406 మంది రక్తదానం చేసి చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకున్నారు. వాకర్స్ క్లబ్, వాసవీ క్లబ్, బాలాజీనగర్ బ్యాడ్మింటన్ టీం సభ్యులు, జగ్గంపేట నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు తొలి తిరుపతి పాదయాత్రగా వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుని చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందుతూ ఉండాలని, ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని పూజలు చేశారు.

గండేపల్లి: జగ్గంపేటలో నిర్వహించిన సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలకు గండేపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, అభిమానులు జగ్గంపేట తరలివెళ్లారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, యువ నాయకులు జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, తెలగరెడ్డి భద్రరావు, దిడ్డి చిన్నశ్రీను, కాటేపల్లి వీరభద్రం, కుమార్, పెనుమర్తి భాస్కరరావు పాల్గొన్నారు. యల్లమిల్లిలో టీడీపీ నాయకులు సుంకవిల్లి వీరవెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు నిర్వహించారు. మద్దిపూడి వీరవెంకటసత్యనారాయణ, మాదిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి బాబ్జి, కనిపే శేషారావు, చీకట్ల నాగరాజు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నాయకులు యాళ్ళ విశ్వేశ్వరరావు, చలంకూరి భాను, వెలుగుల నాని, వై.గోవిందనాయుడు, మదినే దొరబాబు, నెల్లిపాక నాగు, ముత్యాల రాంబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మంతెన శ్రీను, శెట్టిబత్తుల వీరబాబు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీచేశారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. ఆలయాల్లో పూజలు జరిపించారు. వాకపల్లిలో టీడీపీ నాయకులు కురందాస్ అప్పలరాజు, మురదా రమణ, కురందాస్ బాబూరావు కేక్ కట్ చేశారు. పోతులూరు, లంపకలోవల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

శంఖవరం: నెల్లిపూడిలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బద్ది రామారావు, శంఖవరంలో పర్వత సురేష్, కత్తిపూడిలో వెన్నా శివ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టి రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. బద్ది రమణ, టీడీపీ మండల కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, బుర్రా వాసు, కీర్తి వెంకట సుభాష్, పోలం చిన్నా, కర్రి శివాజీ, కొయ్యా రమణ, కంచిబోయిన శ్రీను, సాదనాల లక్ష్మీబాబు, కేశంగి జనార్దన్ పాల్గొన్నారు.

రౌతులపూడి: రౌతులపూడి ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ములగపూడిలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ అధ్వర్యంలోను, రౌతులపూడిలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇటంశెట్టిసూర్య భాస్కరరావు, ఎంపీటీసీ బీజారాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

కోటనందూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు టీడీపీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 17 పంచాయతీల్లో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమాల్లో పెంటకోటభాస్కర సత్యనారాయణ, డి.చిరంజీవిరాజు, అంకంరెడ్డి రమేష్, షేక్ నవాబ్‌జానీ, వాసం నాగేశ్వరరావు, అంకంరెడ్డి బుల్లిబాబు, పోతల సూరిబాబు పాల్గొన్నారు.

తుని రూరల్: ప్రభుత్వవిప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో తేటగుంట టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. టీడీపీ నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, యినిగంటి సత్యనారాయణ, గాడి రాజబాబు ఉన్నారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని తేటగుంటలో సీనియర్ కార్యకర్త చామంతి సత్తిబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ చేపట్టారు.


ప్రత్తిపాడులో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


నెల్లిపూడిలో కేక్ కట్ చేస్తున్న బద్ది రామారావు

జ్యోతుల నెహ్రూ, నవీన్‌కు భువనేశ్వరి అభినందనలు

జగ్గంపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. 75 కిలోల కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం, వృద్ధులకు, రోగులకు పండ్లు అందించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంపై సీఎం సతీమణి నారా భువనేశ్వరి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నవీన్‌కుమార్‌కు ఫోన్ చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'గొప్ప పరిపాలనాదక్షుడు చంద్రబాబు'

తుని రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు గొప్పపరిపాలనాదక్షుడు అని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. యనమల 42 వసంతాల రాజకీయ ప్రస్థానం కార్యక్రమం ఈనెల 10న విజయవంతం చేయడంపై ప్రభుత్వం విప్ యనమల దివ్య ఆధ్వర్యంలో ఆదివారం తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.


తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

ఘనంగా ఈస్టర్ వేడుకలు


సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

జగ్గంపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేటలో ఆదివారం లాథరిన్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజామునే జగ్గంపేట శివారు ఉన్న క్రైస్తవుల శ్మశాన వాటికకు క్రైస్తవులు వెళ్లి తమ బంధువుల సమాధులను పూలతో ప్రత్యేకంగా అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. నూతన వస్త్రాలు ధరించి చర్చిల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిల ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. జగ్గంపేట నెహ్రూ కాలనీలో ఉన్న జీసస్ ప్రేయర్ చర్చ్‌లో పాస్టర్ సాంబేరపు ఎలీషారాజు ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

గండేపల్లి: ఈస్టర్ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జడ్.రాగంపేటలో పాస్టర్లు సుదర్శనరావు, సురేంద్రకుమార్, లాజర్, జాన్ వెస్లీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.


జడ్.రాగంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పర్యాటకులతో పాపికొండలకు వెళుతున్న బోట్లు


దేవీపట్నంలో గండిపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు

పాపికొండలు విహారయాత్రకు 12 బోట్లు

విఆర్‌పురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) పాపికొండలు, పేరంటాలపల్లి విహారయాత్రకు 12 బోట్లలో సుమారు 750 మంది పర్యాటకులు వెళ్ళారు. ఆదివారం కావడంతో పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంది. పేరంటాలపల్లిలోని శివాలయం పర్యాటకులతో సందడి వాతావరణం ఏర్పడింది. అక్కడి నుండి పర్యాటకులు బోట్‌లో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.

దేవీపట్నం: పాపికొండలు విహారయాత్రకు ప్రకృతి అందాలు తిలకించేందుకు పర్యాటకులు ఆదివారం నాలుగు బోట్లలో 205 మంది వెళ్లారు. పోశమ్మగండి బోటు పాయింట్ నుంచి గోదావరి పరీవాహక ప్రాంతాల మీదుగా పేరంటాలపల్లి వెళ్లారు. సాయంత్రం వెనుదిరిగారు. స్వయంభు మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో పోటెత్తారు. వేకువజాము నుంచే గోదావరి నదిలో స్నానాలు చేసి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి సంబంధించి టిక్కెట్ తదితర వాటి ద్వారా రూ.27,800 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

రాచపల్లిలో మాతృవందనం


కార్యక్రమం నిర్వహిస్తున్న స్వామి రామానంద, తదితరులు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాచపల్లి రమణ సేవాశ్రమంలోని మాతృమందిరంలో నిర్వాహకుడు రమణానంద స్వామి, వేద పండితులు పంచమ పుణ్యారాధన నిర్వహించారు. మాతృదేవికి అర్చన, లలితా సహస్రనామ పారాయణ, సంకీర్తన గానామృతం, మాతృ వందన ప్రవచనాలు జరిపారు. బుద్ధరాజు చంటిబాబు, రామలక్ష్మి, పలువురు స్వామీజీలు, మాతాజీలు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పంట పొలాల పరిశుభ్రత


మాట్లాడుతున్న ఈఈ శేషగిరిరావు

కిర్లంపూడి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏలేరు ప్రాజెక్టు పరిధిలోని వీరవరం పరిసరాల్లోని పంట పొలాల పరిశుభ్రతకు సుమారు రూ.20లక్షలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్టు ఇరిగేషన్ పెద్దాపురం ఈఈ పి.శేషగిరిరావు అన్నారు. వీరవరంలో ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు ఆధ్వర్యంలో పంట పొలాల్లో వాటర్‌బాటిళ్లు, చెత్తాచెదారం తీసివేతను ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, జగ్గంపేట డీసీ నీలం శ్రీను, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చదరం చంటిబాబు, భూపాలపట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు, అనుకుల శ్రీకాంత్, కుర్ల చినబాబు, పెద్దాపురం డీసీ రాజశేఖర్, ఇరిగేషన్ డీఈ రవికుమార్, ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తునిలో శానిటేషన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

● డ్రైన్ల అధ్వాన్నంపై సీరియస్


తునిలో సీఎంఆర్ సెంటర్‌లో డ్రైన్ పరిశీలిస్తున్న దృశ్యం

తుని రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తుని పట్టణంలో ప్రధానమైన డ్రైనేజీ అంతా అధ్వాన్నంగా ఉండడమా.. అధికారులు ఏం చేస్తున్నారు? ఇంత నిర్లక్ష్యమా? మురుగు కాల్వలు ఇలా ఉంటే ముంపు రాదా? అటూ ఎమ్మెల్యే యనమల దివ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆమె సీఎంఆర్ సెంటర్ దగ్గర పెట్రోల్ బంకు ప్రక్కన ఉన్న మెయిన్ డ్రైనేజీను పరిశీలించారు. దీనిలో భాగంగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు డ్రైనేజీ స్థితిని, ఆక్రమణలు, అవకతవకల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల తీరు ఎంత మాత్రం సబబుగా లేదన్నారు. తక్షణం యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ శుభ్రం చేసి ప్రతి రోజూ పనులు జరగాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్‌పరసన్ రూపాదేవి, మాజీ చైర్మన్లు యినుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి తదితరులు ఉన్నారు.

నేడు కాత్రావులపల్లి పిషర్ మెన్ సొసైటీకి నామినేషన్ల స్వీకరణ

జగ్గంపేట రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాత్రావులపల్లి పిషర్‌మెన్ సొసైటీ ఎన్నికలకు సోమవారం నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది. ఉదయం 11గంటల నుంచి 12.30 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తారు. 12.30 నుంచి 1గంట వరకు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుంది. అనంతరం 2గంటలకు ముందు నామినేషన్ల ఉపసంహరణ అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. 23న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భద్రతా చర్యల్లో భాగంగా జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, ట్రైనీ డీఎస్పీ జీవన నాలుగు మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా గ్రామంలో నాయకులకు పలువురు సూచనలు చేశారు.

